**GOVERNMENT OF ANDHRA PRADESH**
**FOREST DEPARTMENT**

From
Sri. D. Ravindranath Reddy,
Divisional Forest Officer,
Flying Squad Division,
Tirupati.

To
The Prl.Chief Conservator of Forests,
(Head of Forest Forces),
A.P,Guntur.

**Ref. No. 447/2011/FSD, Dt:09.02.2018**

Sir,

Sub: Notice – Publication of "Tender cum Auction Notice" in leading News papers - Requested – Regarding.

* * *

I submit that the notification for "Tender cum Auction Notice" With regard to the vehicles which were seized & fully confiscated in various Forest Offences in Flying Squad Division, Tirupati is enclosed here with.

In this connection, I request the Prl. Chief Conservator of Forests, A.P., Guntur to keep the vehicle details in the website of Forest Depatment www.forest.ap.gov.in.

This is submitted for favour of information and necessary action.

Yours faithfully,

Encl: As above.

Divisional Forest Officer,
Flying Squad Division
Tiruapti.

Copy to the Addl. Prl. Chief Conservator of Forests, Wildlife Management Circle, Tirupati for favour of information.

Divisional Forest Officer,
Flying Squad Division
Tirupati.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## అటవీ శాఖ

సూచిక నెం.447/2011/ఎఫ్.ఎస్.డి

డివిజనల్ అటవీశాఖాధికారి కార్యాలయము,

తేది: 09.02.2018

సంచార దళ నిఘా విభాగము, తిరుపతి,

చిత్తూరు జిల్లా.

## టెండరు మరియు వేలము నోటీసు

అటవీ శాఖ వారు, అటవీ నేరములలో జప్తు చేసి పూర్తిగా ప్రభుత్వ పరము చేయబడిన 5 వాహనములను కొనదలచిన వారి నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది.వాహనముల యొక్క అమ్మకము టెండరు నిబంధనలకు లోబడి ఉండును కావున వాహనము కొనదలచిన వారు 22.02.2018 తేది మధ్యాహ్నం 02.00 గం॥ల లోపు తమ సీల్డు టెండర్లను ఈ కార్యాలయమునకు స్వయముగా అందచేయవలసినదిగా తెలియజేయడమైనది. సదరు టెండర్లను 22.02.2018 వ మధ్యాహ్నం 03.00 గం॥లకు హాజరు కాబడిన టెండరుదార్ల సమక్షమున టెండరు కమిటీ చే తెరవబడును. టెండరు నందు టెండరు దారుచే ఉదహరించబడిన మొత్తము ప్రభుత్వము నిర్ణయించబడిన మొత్తము కన్నా తక్కువగా ఉన్న యెడల అట్టి వాహనములను అదే రోజు బహిరంగముగా వేలము వేయబడును మరియు 22.02.2018 వ తేదీన అమ్మకము కాకుండా మిగిలియున్న వాహనములను తిరిగి 01.03.2018 వ తేదీన వేలము వేయబడును.

| Sl. No. | Type of Vehicle | Vehicle Reg. No. | Engine No. | Chassis No. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Hyundai Santro | KA01 P 9162 | G4HCYM089941 | MAHAC51GRYM090148 |
| 2 | Mahindra Scorpio | AP03 Q 6682 | | MA1TB2BSLJ94061 |
| 3 | Ford Ikon | AP09 AJ 3690 | PTNOXS61F016B26 | XS6T14A301AC |
| 4 | Hero Honda CBZ | AP03 AL 5024 | KC12EB9GM01604 | MBLKC12EC9GM02761 |
| 5 | Tata Venture | AP03 CM 0659 | 475IDTISUWYS00034 | 483569DYT3E884 |

## టెండరుదారులు ఈ దిగువ తెల్పిన తేదీలను గమనించగలరు

| క్రమ సంఖ్య | టెండరు ఫారము పొందుటకు తేది మరియు సమయము | టెండరు స్వీకరించుటకు ఆఖరు తేది | టెండరు తెరువబడు తేది మరియు సమయము | టెండరు మరియు వేలము వేయు స్థలము |
|---|---|---|---|---|
| 1 | 15.02.2018 నుండి 22.02.2018 మధ్యాహ్నం 01.00 గం॥ వరకు | 22.02.2018 మధ్యాహ్నం 02.00 గం॥ల వరకు | 22.02.2018 మధ్యాహ్నం 3.00 గం॥లకు | డివిజనల్ అటవీశాఖాధికారి వారి కార్యాలయము, సంచార దళ నిఘా విభాగము, తిరుపతి నందు నిర్వహించబడును |

## అమ్మకపు నిబంధనలు:

1. అమ్మకము జరుపు అధికారికి గల ప్రత్యేక అధికారాలు:
    1. టెండరు సమయములో ఏదైన వివాదము తలెత్తిన యెడల, అధికారి నిర్ణయమే తుది నిర్ణయము.
    2. టెండరు తెరుచుటకు ముందు ఏదైనా (కొత్త నిబంధనలు చేర్చుటకు, ప్రకటించుటకు మరియు తొలగించుటకు అధికారము కలదు.
    3. టెండరు అంగీకరించుటకు మరియు తిరస్కరించుటకు/రద్దు పరుచుటకు అధికారము కలదు.
    4. ఏ వ్యక్తినైనను టెండరు నందు పాల్గొనకుండా బహిష్కరించుటకు అధికారము కలదు.
    5. ఏదైనా వాహనములను టెండరు / వేలము నుండి తొలగించు అధికారము కలదు.
2. టెండరు పంపు వారు ముందుగా వాహనములను డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ సంచారదళ నిఘా విభాగము, తిరుపతి వారి అనుమతితో తనిఖీ చేసుకొనవలయును.

3. టెండరుఫారములు కార్యాలయపు పనిదినములలో అనగా ఉ॥10.30 ని॥ నుండి సాయంత్రము 5.00 గం॥లోపు రూ.250/-లకు డివిజినల్ ఫారెస్ట్ ఆఫీసర్ సంచారదళ నిఘా విభాగము, తిరుపతి (Divisional Forest Officer, Flying Squad Division, Tirupati) వారి పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తిరుపతిలో చెల్లుబాటు అగునట్లు డి.డి. చెల్లించి టెండరు ఫారములు పొందవలెను.

4. ధరావత్తు సొమ్ము:-
   1. లారి, మిని లారి, టిప్పర్ మరియు ట్రాక్టర్, డి.సి.ఎం., టొయోటా రూ.10,000/-
   2. టాటా సుమో, వ్యాను, మారుతి వ్యాను, జీపు, ట్రాక్స్, క్వాలీస్, కారు మరియు ఆటో రూ.5000/- మరియు మోటారు సైకిల్ రూ.2,000/- డి.డి. డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, సంచారదళ నిఘా విభాగము, తిరుపతి (Divisional Forest Officer, Flying Squad Division,Tirupati) వారి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నందు తిరుపతి లో చెల్లుబాటు అగునట్లు తీసుకొని ఆ డి.డి.ని టెండరు ఫారమునకు జతపరచవలయును.

5. ప్రతి వాహనమునకు ఒక టెండరు మాత్రమే ఉపయోగించవలయును.

6. 1. టెండరు ఫారములో అన్ని వివరములు పూర్తిగా వ్రాసి సంతకము చేసి పంపవలయును.
   2. ప్రతి టెండరు ఫారమును డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, సంచారదళ నిఘా విభాగము తిరుపతి వారి కార్యాలయమునకు పంపవలయును.
   3. టెండరు కవరుపైభాగమున వాహనపు వేలంలో పాల్గొనుట కొరకు అని స్పష్టముగా వాహనము నెంబరు, మరియు వరుస నెంబరు (Vehicle No. & Sl. No.) తో సహా వ్రాయవలెను.

7. 1. నిర్ణీత నమూనాలో లేని టెండరు మరియు నిర్ణయించిన గడువులోగా ఈకార్యాలయమునకు అందని టెండర్లను తిరస్కరించబడును.
   2. ప్రతి టెండరు ఫారము డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, సంచారదళ నిఘా విభాగము, తిరుపతి వారి కార్యాలయములో గల టెండరు బాక్సులో స్వయముగా వేయవలయును.

8. 1. అంగీకరించిన టెండరు దారుడు వెంటనే అమ్మకపు ధరలో సగం పైకమును ( Half of the Sale amount) తక్షణమే అదే రోజు అనగా 22.02.2018 తేదీన చెల్లించవలయును. చెల్లించని పక్షమున ఎటువంటి నోటీసు లేకుండానే ధరావత్తు సొమ్మును ప్రభుత్వ పరము చేయుట యేగాక అతని టెండరును పూర్తిగా రద్దు చేయబడును. మరియు సదరు వాహనములను తిరిగి అమ్మకమునకు పెట్టబడును.
   2. మిగిలిన పైకము (Balance Sale amount) ఖాయపరిచిన ఉత్తర్వు తేదీ నుండి 15 రోజుల లోపు చెల్లించి వాహనములను స్వాధీనపరుచుకొనవలెను.
   3. అమ్మకపు ధర యొక్క మిగిలిన పైకమును నిర్ణయించిన గడువు లోపల టెండరుదారులు చెల్లించని పక్షమున అంతకుముందు కట్టిన సగంపైకమును ప్రభుత్వ పరము చేయుటయే గాక అతని టెండరును పూర్తిగా రద్దు చేయబడును. మరియు సదరు వాహనమును తిరిగి అమ్మకమునకు పెట్టబడును.

9. టెండరు ఖరారు చేసిన ఉత్తర్వులు జారీ అయిన పిదప టెండరు దారుడు మొత్తము మీద అమ్మకపు పన్ను, సర్ ఛార్జీలు మరియు ఇతర పన్నులు మొదలగున్నవి అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా (15 రోజుల్లోపు) చెల్లించవలయును.

10. వాహనము "ఎట్లా ఉంటే అట్లానే" (As is where is ) అనే నిబంధన మేరకు వేలము వేయబడును. అందువలన కొనుగోలుదారుడు వాహనమును స్వయముగా పరీక్షించుకుని టెండరు వేయవలయును. విక్రయించబోవు వాహనముల నాణ్యత గురించి ఈ కార్యాలయము ఎలాంటి ప్రతిపాదనలు చేయదు.

11. వాహనము యొక్క అమ్మకము డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, సంచారదళ నిఘా విభాగము, తిరుపతి వారు ఖాయపరుచుటకు లోబడి ఉండును.

12. టెండరుదారుడు తనయొక్క పూర్తి చిరునామాను మొబైల్ ఫోన్ నెంబరు, టెండరు ఫారము నందు వ్రాయవలయును. సదరు చిరునామాకు పోస్టు ద్వారా వర్తమానము అందని యెడల ఈ కార్యాలయము ఎటువంటి బాధ్యత వహించదు. ఉత్తరప్రత్యుత్తరములు అందుకొను సమయమున కలుగు తపాలాశాఖ వారి జాప్యమునకు ఈ కార్యాలయము ఎటువంటి బాధ్యత వహించదు.

13. వాహనములు అమ్మకము జరిగిన తర్వాత వాహనములకు సంబంధించి ఏ విధమైన ఆక్షేపణలు అంగీకరించబడవు.

14. టెండరు ఫారములు 22.02.2018 వ తేది మధ్యాహ్నం 01.00 గం॥ వరకు (ఆఫీసు గడియారము ప్రకారము) ఇవ్వబడును,ఆపై టెండరు ఫారములు ఇవ్వబడవు.

15 టెండరు నందు తక్కువ మొత్తము ఆఫరు చేయబడిన /తిరస్కరించబడిన టెండరుదారుని డి.డి.ని మరుసటి రోజున తిరిగి ఇవ్వబడును.

16. సందేహ నివృత్తికై సంప్రదించవలసిన కార్యాలయపు ఫోన్ నెంబరు. 08772280295.

గమనిక:

1) టెండరు మరియు వేలంలో ఉంచబడిన ఏ వాహనము యొక్క రిజిస్ట్రేషను విషయంలోను ఈ కార్యాలయము ఎటువంటి బాధ్యత తీసుకోదు. టెండరు దారుడు వేయగోరు వాహనము రిజిస్ట్రేషన్‌నకు యోగ్యమైనదా కాదా, వాహనపుపన్ను బకాయిలు తదితం వివరముల కొరకు టెండరు మరియు వేలంలో పాల్గొనక మునుపే సంబంధిత రవాణాశాఖ రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు విచారించిన తర్వాత మాత్రమే టెండరు మరియు వేలంలో పాల్గొనవలయును. కొనుగోలుదారుడు వాహనమును తన పేరిట రిజిస్ట్రేషనుచేసుకొను విషయంలో ఎవైనా సమస్యలు ఉత్పన్నమైనచో వాటిపై అటవీ శాఖ ఏ విదమైన బాద్యత వహించదు.

2) 22.02.2018 వ తేదీన అమ్మకము కాకుండా మిగిలియున్న వాహనములను తిరిగి 01.03.2018 వ తేదీన వేలము వేయబడును.

(డి. రవీంద్రనాథ్ రెడ్డి)
డివిజినల్ అటవీశాఖాధికారి
సంచారదళ నిఘా విభాగము,
తిరుపతి, చిత్తూరు జిల్లా.

పొందువారు: అందరు టెండరుదారులకు (జాబితా ప్రకారము)
ఇందుకు నకలు:
తిరుపతి వన్యప్రాణి సర్కిల్‌లోని మండల అటవీశాఖాధికారులందరికి,
అనంతపురం సర్కిల్‌లోని మండల అటవీశాఖాధికారులందరికి,
తిరుపతి వన్యప్రాణి సర్కిల్‌లోని అటవీక్షేత్రాధికారులందరికి సమాచార మరియు ప్రచార నిమిత్తమై పంపడమైనది.
ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి సమాచార నిమిత్తమై సమర్పించడమైనది.
అటవీ సంరక్షణాధికారి తిరుపతి వన్యప్రాణి సర్కిల్ వారికి సమాచార నిమిత్తమై సమర్పించడమైనది.
అటవీ సంరక్షణాధికారి అనంతపురం సర్కిల్ వారికి సమాచార నిమిత్తమై సమర్పించడమైనది.

(డి. రవీంద్రనాథ్ రెడ్డి)
డివిజినల్ అటవీశాఖాధికారి
సంచారదళ నిఘా విభాగము,
తిరుపతి, చిత్తూరు జిల్లా.